SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



కుల ఘర్షణలు... ప్రాంతీయ విద్వేషాలు కావు... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే తారక మంత్రం కావాలి

*నేరమయ రాజకీయాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

*ప్రజాస్వామ్య రక్షణకు గుండె ధైర్యంతో నిలిచే నాయకులతో జనసేన ముందుకు వెళ్తుంది

*జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం

శతఘ్ని న్యూస్: కుల ఘర్షణలతో, ప్రాంతీయ విద్వేషాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేసే పాలన వ్యవస్థ ఎంత మాత్రం భావి తరాలకు శ్రేయస్కరం కాదని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉద్ఘాటించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలి అంటే ముందు నేరమయ రాజకీయాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి అన్నారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ దిశానిర్దేశం చేశారు. పి.ఎ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అధ్యక్షత వహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "విశాఖపట్నంలో చోటు చేసుకున్న పరిణామాలను రాష్ట్ర ప్రజలందరూ చూశారు. ప్రజల బాధలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని... వారి గొంతును వినిపించడాన్ని కూడా సహించలేని స్థితికి పాలక పక్షం చేరింది. ఇది ప్రజాస్వామ్య మనుగడకు ఎంతమాత్రం మంచిది కాదు. నేరమయమైన రాజకీయాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బృహత్తర బాధ్యత మన మీద ఉంది. ఈ బాధ్యతను ముందుకు తీసుకువెళ్లాలి అంటే గుండె ధైర్యంతో ప్రజల పక్షాన నిలిచే నాయకులు ఉండాలి. అలాంటి నాయకులతో జనసేన ముందుకు వెళ్తుంది... ప్రజాస్వామ్యాన్ని రక్షించుకొంటుంది.

*ఆడబిడ్డలకు రక్షణ ఏదీ?

మహిళలకు రక్షణ అనేది ఎక్కడ ఉంది? ఆడ బిడ్డలపై అత్యాచారాలు పెరిగాయి.. అంతేకాదు మాకు అడ్డు వస్తే మీ ఇంటికొచ్చి అత్యాచారం చేస్తామనే స్థాయికి నేరమయ రాజకీయాలు చేరాయి. అంటే వ్యవస్థలను ఎంతగా నిర్వీర్యం చేశారో అర్థం చేసుకోవాలి. ప్రజా గొంతుకను వినిపించేవారిని వేధించే సంస్కృతి వచ్చింది. రాజకీయ కక్ష సాధింపు కేసులు పెరుగుతున్నాయి. వీటన్నింటినీ ఎదుర్కొని ధైర్యంగా నిలబడితేనే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలం. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. కుల ఘర్షణలు, ప్రాంతీయ విద్వేషాలు కావు... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే తారక మంత్రం కావాలి. జనసేన పార్టీ ఈ దిశగా సైద్ధాంతిక బలంతో పని చేస్తుంది. ఇందుకోసం మనందరం పని చేయాలి. కులాలూ, మతాలు, ప్రాంతాల పేరుతో మనుషులను విడివిడిగా చూడటమే నేరమయ రాజకీయాలు చేసేవారి పని. ఇందుకు భిన్నంగా మనం అందరినీ సమూహంగా చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యం అనే భావన పెంపొందించాలి" అన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి పట్ల, పార్టీ నేతలు, శ్రేణుల పట్ల ప్రభుత్వం అవలంభించిన అప్రజాస్వామిక విధానాలను ఖండించి సంఘీభావం తెలిపిన నాయకులకు, పౌర సమాజానికి ధన్యవాదాలు తెలియచేస్తూ తీర్మానం ఆమోదించారు. అక్రమ కేసుల్లో అరెస్టైన వారికి, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపిన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ సమావేశం తీర్మానించింది. ఈ కేసుల్లో అరెస్టయిన వారికి న్యాయ సహాయం అందించిన పార్టీ లీగల్ సెల్ సభ్యులకు, న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు శ్రీ కోన తాతారావు, శ్రీ పంతం నానాజీ, శ్రీ ముత్తా శశిధర్, శ్రీ పితాని బాలకృష్ణ, శ్రీ చేగొండి సూర్యప్రకాశ్, శ్రీ కనకరాజు సూరి, శ్రీ అర్హం ఖాన్, శ్రీ టి.శివశంకర్, శ్రీ బొలిశెట్టి సత్య, శ్రీ పాలవలస యశస్వి, శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, శ్రీ పెదపూడి విజయ్ కుమార్, శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ ఎ.వి.రత్నం, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ కందుల దుర్గేష్, శ్రీ కొటికలపూడి గోవిందరావు, శ్రీ పోతిన వెంకట మహేశ్, శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, శ్రీ గాదె వెంకటేశ్వరరావు, శ్రీ షేక్ రియాజ్, శ్రీ మనుక్రాంత్ రెడ్డి, డా.హరిప్రసాద్, శ్రీ టి.సి.వరుణ్, శ్రీ పి.హరిప్రసాద్, శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



చట్టాలను అపహాస్యం చేసే రాజకీయ ఉగ్రవాదులు రాష్ట్రాన్ని పాలించడం దౌర్భాగ్యం

*వైసీపీది ఉత్తరాంధ్ర విధ్వంస రచన
*వైసీపీ వాళ్ళ అహంకారానికి చెప్పు చూపిస్తే తప్పేంటి?
*వివాదాలు సృష్టించి కల్లోలాలు రేపాలని చూస్తున్నారు
*నేరమయ రాజకీయాల నుంచి రాష్ట్రాన్ని విముక్తం చేయాలి
*ఈతరం మేల్కొకుంటే రాష్ట్రానికి పెను నష్టం తప్పదు
*ఉత్తరాంధ్రపై అమ్మలాంటి మమకారం నాది!
*ఉత్తరాంధ్రలో జనసేన జెండా ఎగరాలి
*ప్రతికూల సమయంలో భుజం కాసే వారికి తుది శ్వాస వరకు తోడుంటా
* మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో విశాఖ అక్రమ కేసులు ఎదుర్కొన్న నాయకులతోఆత్మీయ సమావేశం నిర్వహించిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: "వైసీపీ విశాఖపట్నం కేంద్రంగా విధ్వంసం చేయాలని చూస్తోంది. అక్కడి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి ఘర్షణలు సృష్టించాలని ప్రయత్నాలు చేస్తోంది. వివాదాలు సృష్టించి కల్లోలాలు రేపాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. దీనిలో భాగమే ఈ నెల 15వ తేదీన జరిగిన జనసేనపై ఆంక్షలు... విమానాశ్రయంలో ప్రభుత్వ ప్రాయోజిత గలాటా. ప్రజా సమస్యలు వినేందుకు జనవాణి కార్యక్రమం కోసం మేం వస్తే, దానిపై మీకున్న భయం ఏంటీ? ఎందుకు? కార్యక్రమాన్ని ఎందుకు జరగనివ్వలేదు..? కార్యక్రమం నిర్వహిస్తామని ఎప్పుడో ప్రకటించినా, దానికి తగిన విధంగా పోలీసులు ఏర్పాట్లు చేసుకోవాల్సింది పోయి తిరిగి మా మీద కేసులు పెట్టడం అంటే కచ్చితంగా ఇదో నాటకం అని అర్థం అవుతుంది" అన్నారు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం ఘటనలో అక్రమ కేసులు ఎదుర్కొన్న జన సైనికులు, పార్టీ నాయకులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఉత్తరాంధ్రలో వైసీపీ వాళ్ళు చేస్తున్నది విధ్వంస రచన. ఉత్తరాంధ్రపై నాకున్న ప్రేమ మాటల్లో వ్యక్తం చేయలేనిది. సిక్కోలు ఉద్యమం నాకు పోరాట అడుగులు నేర్పితే, అక్కడి ఆటపాట నన్ను చైతన్యవంతుడ్ని చేశాయి. ఉత్తరాంధ్ర ప్రజల అంతు లేని ఆరోగ్య సమస్యగా మారిన ఉద్దానం కిడ్నీ భూతంపై ముందడుగు వేసినా, వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని గళం ఎత్తినా ఉత్తరాంధ్రపై ఉన్న మమకారమే నన్ను ముందుకు నడిపించింది. మరి వైసీపీ వాళ్ళకు ఉత్తరాంధ్రపై ఏం అభిమానం ఉంది. అక్కడి ప్రజల బాధలు తెలుసుకొని వారి గొంతుకనయ్యేందుకు వెళ్తే– అడుగడుగునా ఆటంకం కల్గించిన వైసీపీ ప్రయత్నం చూస్తే దీనిలో భారీ కుట్ర ఉందని అర్థమవుతుంది. నాకు కష్టకాలం వేళ అండగా నిలిచిన వారికి, భుజం కాసిన వారిని జీవితాంతం వదలను. తుది శ్వాస వరకు తోడుగా నిలుస్తా. కచ్చితంగా నాయకులకు, జన సైనికులకు అండగా నిలబడతాను. ఎంతటి కష్టం వచ్చినా చేయి వదిలేది లేదు. జనసేన పార్టీ అనేది కేవలం రాజకీయ ఉద్యోగాలు కల్పించడానికి ఉన్నది కాదు. ఇదో పోరాటాల వేదిక. కచ్చితంగా ఇక్కడి నుంచి బలమైన నాయకత్వం రావాలని భావిస్తాను. అధికారం అంటే కొన్ని కులాల మధ్య, వ్యక్తుల మధ్య ఉండిపోయేది కాదు. దానిని తీసుకునేందుకు కొత్త నాయకత్వం కచ్చితంగా రావాలి.

*చట్టాలను అమలు చేయరు... పాటించరు... గౌరవించరు

భారతదేశ అత్యుత్తమ రాజ్యాంగంపై జనసేనకు అపార గౌరవం ఉంది. చట్టాలపై నమ్మకం ఉంది. కానీ రాష్ట్రాన్ని పాలిస్తున్న అధికార పార్టీకి మాత్రం చట్టం అంటే చులకన భావం. దానిని అందరికీ సమానంగా అమలు చేయరు. వీరు చట్టాలను పాటించరు.. గౌరవించరు. చట్టాలను అపహాస్యం చేసే రాజకీయ ఉగ్రవాదులు రాష్ట్రాన్ని పాలించడం మన దౌర్భాగ్యం. రక్షించాల్సిన వ్యవస్థలే భక్షిస్తుంటే సామాన్యుడు ఎలా బతకగలుగుతాడు. నేరమయ రాజకీయాలు చేస్తున్న నాయకులకు ఐపీఎస్ అధికారులు సెల్యూట్ చేయడం మన రాష్ట్రంలోనే ఉంది. అధికారం ఉంది కాబట్టి ఏం చేస్తామన్నా చెల్లదు. సమాజంలో కాస్త గుర్తింపు ఉన్నవారినే ఈ ప్రభుత్వం ఇష్టానుసారం ఇబ్బందిపెడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి? ప్రతి మనిషికి ఆత్మగౌరవం ఉంటుంది. దానిని దెబ్బతీస్తే బ్రతకడం కూడా కష్టం అవుతుంది. భూమి తల్లికి ఎలా నమస్కరిస్తామో సాటి మనిషికి అలాగే నమస్కరిస్తాం. అయితే ఎదుట వారు దాన్ని ఎలా అర్థం చేసుకుంటారు... ప్రతిస్పందిస్తారు అన్నదే కీలకం. రాష్ట్రంలో అలాంటి ప్రతి నమస్కారం చేసే సంస్కృతి కూడా లేదు.

*మీది మాత్రమే భావ స్వేచ్ఛ.. మాది కాదా?

మీరు ఏ భాషలో మాట్లాడితే అదే భాషలో సమాధానం చెప్పినప్పుడు మీకు ఉన్న భావ స్వేచ్ఛ మాకు ఎందుకు ఉండదు. అధికార పార్టీకే భావ స్వేచ్ఛ ఉంటుంది అని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం అందరికీ సమానంగా.. దాని గొప్ప ఫలాలు అందాలి. రాజ్యాంగంలోని బాధ్యతలు, హక్కులు అందరికి సమానంగా వర్తిస్తాయి. మీకేమి కొత్తగా కొమ్ములు పుట్టుకు రాలేదు. మీకేమి కొత్తగా రాజ్యాంగం లేదు. మీకు ప్రత్యేక చట్టాలు ఏమి లేవు. మీరు తప్పులు చేస్తే చట్టాలు ఉండవు కానీ, పేదలపై వేధింపులకు మాత్రం చట్టాలు వాడతారు. వ్యవస్థలను దుర్వినియోగం చేస్తారు.

*వైసీపీ తీరుకు చెప్పు చూపించక ఏం చూపించాలి

అన్ని వ్యవస్థలను నాశనం చేసే పాలకులకు, పెద్ద స్థాయి అధికారులు కూడా వంగి వంగి సలాం చేస్తుంటే చెప్పు చూపించక ఏం చూపించాలి. ఇంట్లోని ఆడవాళ్ళని రేప్ చేసి చంపేస్తాం అని అంటున్న వారికి పాలకులు గులాం కొడుతుంటే తిరగబడక ఇంకేం చేస్తాం..? ఒక సామాన్యుడి గుండె ఎంత మండిపోతుందో ఆలోచించండి. మేము రాష్ట్రంలో ఎక్కడికి రావాలో.. ఎలా మాట్లాడాలో, ఎలా నడుచుకోవాలో మీరే నిర్దేశిస్తే ప్రజాస్వామ్యం ఉన్నది ఎందుకు..? రాజ్యాంగం మనకు సాధికారత ఇచ్చింది. దానిని ఎప్పుడు అతిక్రమించొద్దు. మీరు ఎన్ని చేసినా సహిస్తాం.. భరిస్తాం... చివరకు మాత్రం యుద్ధం చేసి గెలుస్తాం.

*ప్రతికూల పరిస్థితుల్లోనే నాయకత్వ లక్షణాలు

విశాఖపట్నం పర్యటనకు ఐదు రోజుల ముందే కొందరు సన్నిహితులు, శ్రేయోభిలాషుల నుంచి విశాఖలో ప్రభుత్వం చేయబోయే విధ్వంసం గురించి కొంత సమాచారం వచ్చింది. అయితే వాటికి భయపడి ఇంట్లో ఉండిపోతే ఎప్పుడు ముందుకు కదలగలం..? అందుకే తెగింపుతో విశాఖలో అడుగుపెట్టాం. అడుగుపెట్టిన దగ్గర నుంచి ప్రభుత్వం చేయబోయే ధ్వంస రచన అర్థమైంది. చాలా సహనంతో ఉన్నాం. పోలీసులు చేసిన అదిలింపులకు వెరవలేదు. అయితే అర్ధరాత్రి బస చేసిన హోటల్లో పోలీసులు పూర్తిస్థాయిలో చేసిన నాటకీయ పరిణామాలు నాకు ఆవేదన నింపాయి. అరెస్టుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వారికి అండగా నిలబడాలని నిర్ణయించాం. నాయకత్వం అంటే తెల్ల చొక్కా వేసుకొని, సరదాగా ముగ్గురిని వెనక పెట్టుకుని తిరిగేది కాదు. నాయకత్వం అంటే అదో పెద్ద బాధ్యత. ప్రతికూల పరిస్థితుల నుంచే గొప్ప నాయకులు పుడతారు. కొత్త తరం నాయకత్వం ప్రజా సమస్యల నుంచి పోరాటాల నుంచి పుట్టాలి అన్నది నా అభిలాష. దానికి తగినట్లుగానే రాటు తేలదాం. విశాఖ అక్రమ అరెస్టులు మనలో మరింత సమన్వయాన్ని, సంఘటిత భావనను పెంచాయి. ఇదే స్ఫూర్తితో ఉత్తరాంధ్ర ప్రజా సమస్యల మీద పోరాడే నూతన నాయకత్వం రావాలని కోరుకుంటాను.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022

*నాకేంటి నుంచి మాకేంటిలోకి రండి

రాష్ట్రంలో వ్యక్తులంతా విడివిడిగా విడిపోయారు. నా నేల, నా భూమి, నా సంస్కృతి, నా రాష్ట్రం అనే భావన లేదు. కేవలం నా కులం.. నాకేంటి అన్న వ్యక్తిగత స్వార్థ భావన నుంచి మనం బయటకు రావాలి. ఈతరం దీనిపై కళ్ళు తెరవకపోతే రాష్ట్రాన్ని రక్షించడం దాదాపు అసాధ్యం. కచ్చితంగా నేటి తరంలో దీనిపై బలమైన ఆలోచన రేకెత్తించేలా జనసేన పోరాటాలు ముందుకు వెళ్లాలి. జరుగుతున్న అన్యాయం, భవిష్యత్తు తరాల దోపిడిని అర్థం చేసుకొని పాలకులను ప్రశ్నించాల్సిన సమయం ఇది. కచ్చితంగా దీనికి సమాయత్తమవుదాం. నాయకుడికి ప్రజల అవసరం ఎంత ఉందో ప్రజలకు కూడా మంచి నాయకత్వం అవసరం అంతే ఉంది. దీనిని ప్రజల్లోకి తీసుకువెళ్దాం. 2019లో ఒక్కసారి అవకాశం ఇచ్చిన పాపానికి రాష్ట్రం ఎంత నాశనం అయిందో కళ్లారా చూస్తున్నాం.

*సంఘటితంగా ఎదుర్కొందాం

న్యాయపరమైన అంశాల పట్ల జనసేన పార్టీ నాయకులు శ్రేణులు కచ్చితంగా చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉంది. వ్యవస్థల్లో బలమైన మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చాను. ఈ ప్రయాణంలో ఎందరో నాకు అండగా నిలిచారు. విశాఖ ఘటనతో మనం ఎంత సంఘటితంగా ఉన్నామో బలమైన పోరాటాలు ఎలా చేయగలమో అర్థం అయ్యింది. ఈ పాలకుల తీరు చూస్తే... ఈ రాష్ట్రానికి ఏమైనా చేయండి అని అడిగేలా లేదు.. మీరు ఏమీ చేయకపోతే చాలు అన్నట్లుగా ఉంది. కచ్చితంగా ప్రజా పోరాటాలను నిర్మించుకుందాం. ఈ ప్రభుత్వ దురాగతాల మీద సంఘటితంగా పోరాడుదాం. స్థానికంగా ఉండే ప్రతి సమస్యను గుర్తించండి. పార్టీకి మద్దతుదారులను కూడగట్టండి. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికాబద్ధంగా పని చేద్దాం. ప్రజాస్వామ్యానికి గొప్ప శక్తి ఉంది. 151 మంది ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీని మనం నిత్యం వణికిస్తున్నామంటే అది ప్రజాస్వామ్యం గొప్పదనమే. లక్ష మంది బాధితుల్లో మొదట గొంతు ఎత్తేది ఒక్కడే. అక్కడి నుంచే మిగిలినవారు అన్యాయంపై గొంతు ఎత్తుతారు. ఇంట్లో కూర్చుని అన్యాయం జరిగింది, అక్రమం జరిగింది అంటే కుదరదు. మొదట నువ్వు గొంతెత్తాలి. మార్పు నీ నుంచే మొదలు కావాలి. ఈ తరం మేల్కొనకపోతే రాష్ట్రంలో నేరం చట్టబద్ధం అయిపోతుంది. ప్రజా సమస్యలను కనీసం అర్థం చేసుకోకుండా, కేవలం ఎన్నికల కోసం వచ్చేవారి కోసం జనసేన పార్టీ లేదు. పార్టీ ప్రయాణంలో ఇప్పటికే బలమైన నాయకుల్ని, కొత్త తరాన్ని సమీకరించగలిగాం. ప్రజా పోరాటాలను బలంగా చేసి ప్రజల వైపు నిలబడేలా సమర్థ నాయకులు జనసేనలో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన సిద్ధాంతాలను, పార్టీ భావజాలాన్ని బలంగా ఓటర్లలోకి తీసుకువెళ్లాలి. నేరమయ రాజకీయాలనుంచి రాష్ట్రాన్ని విముక్తం చేయాల్సిన అవసరం కచ్చితంగా ఉంది.

*అధికారంలోకి రాగానే సీపీఎస్ రద్దు చేస్తాం

కొందరు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల వేదన బాధ కలిగిస్తోంది. జనసేన అధికారంలోకి రాగానే సీపీఎస్ ను రద్దు చేసే బాధ్యతను తీసుకుంటాం. సుగాలీ ప్రీతి కేసును తొలుత చేపడతాం. అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తాం. గందరగోళంగా ఉన్న వ్యవస్థలను చక్కదిద్దుతాం. రాజ్యాంగంలో చెప్పినట్లు అందరికీ సమన్యాయం జరిగేలా పాలన ఉంటుంది. పేదలకైన పెద్దలకైనా ఒకే తరహా న్యాయం అమలు జరిగేలా చూస్తాం. శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా రాష్ట్రాన్ని పరిపాలిస్తాం. రాష్ట్ర ప్రజలందరి శ్రేయస్సు దృష్ట్యా జనసేన పార్టీ విధానాలు, నిర్ణయాలు ఉంటాయి. పార్టీ మేనిఫెస్టో లో కూడా అదే ఉంటుంది. కచ్చితంగా 2024 లో జనసేన ప్రభుత్వం స్థాపిస్తాం " అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

ఉత్తరాంధ్ర నుంచి వైసీపీ నాయకులు జనసేనలో చేరిక

★ చీపురుపల్లి, పాయకరావుపేట నియోజకవర్గాల నుంచి చేరికలు

శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గం నుంచి వైసీపీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి సమక్షంలో ఈ చేరికలు ఆదివారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగాయి. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గెడ్డపువలస గ్రామ సర్పంచ్ శ్రీ తుమ్మగంటి సూరి నాయుడు, గరివిడి గ్రామ ఉప సర్పంచ్ శ్రీ చందక రాము నాయుడు చేరారు. వీరితోపాటు గెడ్డపువలస గ్రామం మాజీ ఎంపీటీసీ శ్రీ సెగ నీలకంఠం, గరివిడి గ్రామ వార్డు మెంబర్లు శ్రీ సెగ సత్యం, శ్రీ ఆలమండ రమణ, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీ విసినిగిరి శ్రీనివాసరావు, శ్రీ కడగల రమణ, గరివిడి ఫాకర్ యూనియన్ నాయకులు శ్రీ అడ్డాల రామచంద్రరాజు, శ్రీ దమరసింగి ఆదినారాయణ, బీజేపీ రాజాం పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గోకవలస సాయి మణి, వైసీపీ నాయకులు శ్రీ చీపురుపల్లి రామచంద్రలు వైసీపీ నుంచి జనసేనలోకి చేరిన వారిలో ఉన్నారు. ఉత్తరాంధ్ర సీనియర్ నాయకుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గం చీపురుపల్లి నుంచి ఈ చేరికలు జరిగాయి. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం పని చేయాలని, ప్రజా పోరాటాలతో ముందుకు వెళ్లాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

★ పాయకరావుపేట నుంచి..

జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజక వర్గంలోని కాగిత ఎంపీటీసీ శ్రీ అకేటి గోవిందరావు, కోటవురట్ల మండల వైసీపీ నాయకులు శ్రీ సింగంపల్లి శ్రీనివాస్ జనసేనలో చేరారు. వీరికి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీమతి పరింగిశెట్టి కీర్తన

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తిరుపతికి చెందిన శ్రీమతి పరింగిశెట్టి కీర్తనను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. శ్రీమతి కీర్తన 2016 నుంచి పార్టీకి సేవలు అందిస్తున్నారు. 2019 ఎన్నికల అనంతరం క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను బలంగా జనంలోకి తీసుకెళ్లడంతోపాటు టెలివిజన్ చర్చల్లో పార్టీ గళాన్ని బలంగా వినిపించాలని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022

అత్యవసర వేళల్లో అపర సంజీవనిలు అంబులెన్సులు

*జనసేన ఉచిత అంబులెన్సు సర్వీసులను ప్రారంభించిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ప్రాణాపాయ సమయంలో, మనిషి ప్రాణాన్ని నిలబెట్టడానికి అంబులెన్సుల సేవలు ఎంతో విలువైనవని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ఉచిత అంబులెన్స్ సర్వీసులను మంగళగిరి పార్టీ కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదివారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. దాదాపు రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ మూడు అంబులెన్సులలో అత్యాధునిక వెంటిలేటర్లు, అధునాతన లైఫ్ సపోర్టు యంత్రాలతో పాటు 40 రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయి. ఈ మూడు అంబులెన్సులు రాజానగరం నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా సేవలు అందించనున్నాయి. అత్యవసర సేవలు అవసరమైన బాధితులు ఫోన్ చేసిన వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీనికోసం ప్రత్యేక ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేశారు. ఈ మూడు అంబులెన్సుల కోసం ఆరుగురు డ్రైవర్లు, తొమ్మిది మంది వైద్య సిబ్బంది పని చేయనున్నారు.

సోమవారం నుండి అందుబాటులోకి ఉచిత అంబులెన్స్ సేవలు

రాజానగరం మూడు మండలాలలో మండలానికి ఒక అంబులెన్స్

రాజానగరం నియోజకవర్గ ప్రజల వైద్య సహాయార్థం అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కి వెళ్లడానికి గవర్నమెంట్ అంబులెన్సులు సరైన సమయంలో అందుబాటులో లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై రాజానగరం నియోజకవర్గ బత్తుల బలరామకృష్ణ అకుంఠిత దీక్షతో ఆలోచించి జనసేన పార్టీ ద్వారా ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలను అందించాలని నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా అంబులెన్స్ లను ఏర్పాటు చేసిన సంగతి అందరికీ విధితమే. ఈ అంబులెన్స్ సేవలు సోమవారం నుంచి రాజనగరం నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలలో మండలానికి ఒకటి చొప్పున అందుబాటులో ఉంటాయని బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

*జనసైనికుడికి రూ. 5 లక్షల ప్రమాద బీమా

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు, పార్టీ కోసం అహర్నిశలు నిస్వార్థంగా పనిచేసిన జన సైనికుడు శ్రీ బలికిరి ప్రణయ్ కుమార్ ఇటీవల అనుమానస్పద స్థితిలో ఆటో ప్రమాదంలో మృతి చెందారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన ప్రణయ్ కుటుంబ సభ్యులు గుంటూరు జిల్లా మంగళగిరి పార్టీ కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిశారు. ఈ సందర్భంగా ప్రణయ్ తల్లి శ్రీమతి వరలక్ష్మి, సోదరి ప్రగతిలను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ ప్రవేశపెట్టిన కీయాశీలక సభ్యత్వం ప్రమాద బీమా పథకం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటానని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ మనుక్రాంత్ రెడ్డి, కావలి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ అలహరి సుధాకర్ పాల్గొన్నారు.

*జన సైనికుడి ఆకాంక్ష నెరవేర్చిన శ్రీ పవన్ కళ్యాణ్

తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం రామేశ్వరం గ్రామానికి చెందిన జనసైనికుడు శ్రీ కొటికలపూడి సత్తిబాబు ఇటీవల గొంతు క్యాన్సర్ బారినపడి మృత్యువుతో పోరాడుతున్నాడు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన శ్రీ సత్తిబాబు.. ఎప్పటి నుంచో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కలిసి ఆయనతో మాట్లాడాలని ఆశపడ్డారు. ఆ కోరిక తీరకుండానే తీవ్ర అనారోగ్యం బారిన పడ్డాడు. ఈ విషయాన్ని నియోజకవర్గ నాయకులు, జనసేన కార్యకర్తల ద్వారా తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు... ఆదివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో శ్రీ సత్తిబాబును కలిసి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



26 జిల్లా కేంద్రాల్లో జనవాణి కార్యక్రమం

* జగనన్న కాలనీలు, టిడ్కో గృహ సముదాయాల్లో జనసేన సోషల్ ఆడిట్
* నవంబర్ 12, 13, 14 తేదీల్లో జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ళ పరిశీలన
* శ్రీ పవన్ కళ్యాణ్ పాల్గొంటారు
* విశాఖలో శ్రీ పవన్ కళ్యాణ్ మీద దాడికి కుట్ర చేశారు
* వైసీపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించింది
* విశాఖ ఘటనలో సంఘీభావం తెలిపిన ప్రజాస్వామ్యవాదులకు పేరు పేరునా ధన్యవాదాలు
* పీఏసీ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో శ్రీ నాదెండ్ల మనోహర్
* సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ప్రజా సమస్యలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా అర్జీలు స్వీకరించే జనవాణి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహించాలని నిర్ణయించినట్టు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రకటించారు. గిరిజన జిల్లాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రెండు ప్రాంతాల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. నవంబర్ 12,13, 14 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ల వద్ద జనసేన పార్టీ తరఫున సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొననున్నట్టు తెలిపారు. ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలతో పాటు తీసుకున్న పలు కీలక నిర్ణయాలు, ఆమోదించిన తీర్మానాలను వివరించారు. విశాఖ పర్యటన తదనంతర పరిణామాలు, రాష్ట్రంలో కులాల మధ్య వైషమ్యాలు రేపే విధంగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రల మీద రూపొందించిన ప్రత్యేక వీడియోను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. అనంతరం శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా నాలుగు విడతలు జనవాణి కార్యక్రమం నిర్వహించాం. తిరుపతి వేదికగా జరిగిన నాలుగో విడత జనవాణి కార్యక్రమంలోనూ విశాఖలో ఉత్తరాంధ్ర జిల్లాల తదుపరి జనవాణి కార్యక్రమం ఉంటుందని ప్రకటించాం. మూడు రోజుల పాటు ఉత్తరాంధ్రలో పర్యటించనున్న విషయాన్ని కూడా వెల్లడించాం. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నాలుగు విడతల జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై 2781 అర్జీలు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా స్వీకరించారు. సామాన్య ప్రజలు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి సమస్యను తీసుకువెళ్తే న్యాయం జరుగుతుందన్న ధైర్యంతో ఎంతో మంది జనవాణి కార్యక్రమానికి తరలివచ్చారు. జనసేన పార్టీకి అందిన అర్జీల్లో 28 ప్రభుత్వ శాఖల నుంచి 1671 అర్జీలు సమర్పించి అక్నాలడ్జిమెంట్లు స్వీకరించడం జరిగింది. విశాఖలో జనవాణి కార్యక్రమం జరిగితే అధికార పార్టీ నాయకుల దాష్టికాలు, ముఖ్యంగా భూ స్కాములు బయటపడతాయన్న ఉద్దేశంతోనే ఆ కార్యక్రమం జరగకుండా కుట్ర పన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అర్థమయ్యింది. ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకునేందుకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 26 జిల్లాలకు ఉన్న 26 రాజధానుల్లో జనవాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించాం. గిరిజన జిల్లాలో మాత్రం ప్రజల సౌలభ్యం కోసం పాడేరు, రంపచోడవరంలలో కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

* కేంద్రం గ్రాంటుని దారి మళ్లించారు

శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వంలో పేదల ఇళ్ల నిర్మాణం పత్రికా ప్రకటనలకే పరిమితం అవుతోంది. జగన్ రెడ్డిని నమ్ముకుని ప్రజలు ఓటు వేశారు. అయితే పేదల సొంత ఇంటి కల మాత్రం నెరవేరలేదు. గడచిన మూడున్నరేళ్లలో కేవలం 8 శాతం లక్ష్యాలు మాత్రమే పూర్తయ్యాయి. జగనన్న కాలనీల్లో ఏంపిక చేసిన లబ్దిదారులు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి. టిడ్కో ఇళ్ల వద్ద సైతం కనీస మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితి. రహదారులు బాగాలేక కాంట్రాక్టర్లు మెటీరియల్ తోలలేకపోతున్నమన్నా ప్రభుత్వంలో చలనం లేదు. ఈ పథకానికి కేంద్రం ఇచ్చిన రూ. 4500 కోట్ల గ్రాంటు నుంచి రూ. 1540 కోట్లు ఈ ప్రభుత్వం వివిధ పథకాలకు దారి మళ్లించింది. జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ల వద్ద పరిస్థితులు సమీక్షించి ఒక సోషల్ ఆడిట్ నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. నవంబర్ 12, 13, 14 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నాం. రిటైర్డ్ ఇంజినీర్లు, నిపుణులు ఈ కార్యక్రమంలో మాకు సహకరించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జగనన్న కాలనీ, టిడ్కో గృహ సముదాయాల వద్దకు వెళ్లి ఎందుకు ఇళ్లు కట్టలేకపోతున్నారు. మౌలిక వసతుల పరిస్థితి ఏంటి? లబ్దిదారులతో మాట్లాడి... 175 నియోజకవర్గాల నుంచి నివేదికలు తెప్పించుకుని వారంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి నివేదిక సమర్పించే ఏర్పాటు చేయబోతున్నాం. లబ్దిదారులు చెల్లించిన మొత్తానికి బ్యాంకులకు వడ్డీలు కట్టుకోలేక ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మా నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తారు.

* కలసికట్టుగా వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటాం

శనివారం నుంచి మంగళగిరి పార్టీ కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కొన్ని సంఘటనల గురించి.. అరాచకపాలనతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్న తీరు.. మా నాయకులు, జనసైనికుల మీద ప్రభుత్వం ఎవరూ ఊహించని విధంగా వేధింపులకు దిగడం.. ప్రశాంతంగా ఉండే విశాఖలో జనవాణి కార్యక్రమం చేసుకోవాడానికి వెళ్లినప్పుడు వాళ్లు పెట్టిన ఇబ్బందులు.. రిమాండ్ కి పంపిన 9 మంది మా నాయకుల కుటుంబాలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం చాలా అప్రజాస్వామికంగా.. గొంతు నొక్కే విధంగా వైసీపీ అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రయత్నం చేస్తుంది. జనవాణి కార్యక్రమం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో అధికార పార్టీ దాష్టికాలు బయటపడతాయని.. భూ కుంభకోణాలు వెలుగుచూస్తాయన్న ఉద్దేశంతోనే జనవాణి జరగకుండా కుట్ర చేసిందని తెలుస్తోంది. ఈ సంఘటనను రాష్ట్రంలోనే కాక దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులంతా ముక్త కంఠంతో ఖండించారు. ప్రతి ఒక్కరు మా పార్టీ అధ్యక్షులకు సంఘీభావం తెలిపారు. అంతా కలసికట్టుగా ఈ అరాచకపాలనను ఎదుర్కోవాలని నిర్ణయించారు.

* ప్రభుత్వమే లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించింది

వ్యవస్థల దుర్వినియోగం.. ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం కోల్పోయే విధంగా అధికారంలో ఉన్న వారే శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు, మేము ఆ రోజు సాయంత్రం గం. 4.45 నిమిషాలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటే అంతకు గంట క్రితం జరిగిన సంఘటనలో ప్రతి ఒక్కరినీ ముద్దాయిగా చేర్చేసి మొత్తం 188 మంది మీద కేసులు పెట్టారు. 98 మంది మీద 307 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేయడం కంటే ఆశ్చర్యం ఏముంది. రిమాండ్ రిపోర్టులో చెత్త బుట్ట మూతను డెడ్లీ వెపన్ కింద తీసుకున్నారు. జెండా కర్ర కారుకు తగిలితే మంత్రి గారి కారు మీద కుట్రపూరితంగా దాడి చేశారని చెబుతున్నారు. ఎయిర్ పోర్టు సెక్యూరిటీ మొత్తం కేంద్ర బలగాలయిన సీఐఎస్ఎఫ్ చేతిలో ఉంటుంది. ఇప్పటి వరకు వారు ఈ ఘటన గురించి ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వ పెద్దల నుంచి ఫోను వెళ్లడం వల్లే విచ్చలవిడిగా ప్రయత్నం చేశారు. విశాఖ ప్రజల్ని భయభ్రాంతుల్ని చేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు, మేము బస చేసిన గదుల పక్కన మా నాయకుల్ని ఈడ్చుకెళ్లారో.. ఎంత అరాచకం సృష్టించారో ఒక వీడియో ద్వారా మీకు చూపిస్తాం. ఈ తీరుని అంతా ఖండిస్తున్నాం.

* గర్జనకు సెక్షన్ 30 అమల్లో లేదా?

మరుసటి రోజు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పోలీసులు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కింద నోటీసు ఇచ్చి.. ఎక్కడా మీటింగులు పెట్టకూడదు, డ్రోన్లు వాడకూడదు అని కట్టడి చేశారు. న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగిన వ్యక్తిగా ఆయన నోటీసులు తీసుకున్నారు. మేము విశాఖ వెళ్లేందుకు 7వ తేదీ టిక్కెట్ తీసుకుంటే 12వ తేదీన మా నాయకులు వెళ్లి కమిషనర్, డీసీపీలను కలిసి లిఖితపూర్వక సమాచారం అందించారు. అప్పుడు పోలీసులు సెక్షన్ 30 అమల్లో ఉన్న విషయాన్ని మా నాయకులకు చెప్పలేదు. అప్పటికప్పుడు ఒక కాగితం తయారు చేసి తీసుకువచ్చి నోటీసు ఇచ్చారు. ఉదయం అధికార పార్టీ స్పాన్సర్ ప్రోగ్రాంగా గర్జన నిర్వహించారు. దానికి నోటీసులు లేవా? దానికి సెక్షన్ 30 వర్తించదా? శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాక సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ కూడా చేయలేదు. ఈ విషయాలన్నింటికీ సంబంధించి రెండు తీర్మానాలు పీఏసీలో చేశాం. విశాఖ ఘటన సందర్భంగా మాకు అండగా నిలబడిన వివిధ పార్టీల పెద్దలు, ప్రజాస్వామ్యవాదులుగా నిలబడిన వ్యక్తులు కలసి సంఘీభావం తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలిపాం. మా జనసైనికుల ఇళ్లకు అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో వెళ్లి భయభ్రాంతులకు గురి చేసి వారి కుటుంబ సభ్యులతో పోలీసులు అవమానకర రీతిలో ప్రవర్తించారు. అలాంటి పరిస్థితుల్లో ధైర్యంగా నిలబడిన వారందరికీ సంఘీభావం తెలపడంతోపాటు మా అందరిలో మనో ధైర్యం నింపిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం కృతజ్ఞతలు చెప్పింది.

* ప్రభుత్వ అవినీతి, అరాచకాల్ని ప్రజలకు వివరిస్తాం

శ్రీ జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అవనీతి, అరాచకపాలనను ప్రజలకు వివరించే అంశాన్ని ఒక బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తాం. బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా పోరాటం చేస్తాం. ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని పార్టీ నాయకులు కూడా ప్రతి ఒక్కరూ పీఏసీ సమావేశంలో బాధ్యత వ్యక్తపర్చడం జరిగింది. విశాఖ వేదికగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నిందో అంతా చూశారు. విశాఖలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి వాహనం మీద నిలబడి ఒక ఐపీఎస్ అధికారి కార్యక్రమం ఆపేయమని ఒత్తిడి తేవడం ఆశ్చర్యం కలిగించింది. వైసీపీ నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద దాడికి కూడా సిద్ధమయ్యారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన సాగుతుంటే ఎందుకు లైట్లు తీసేశారు. ఎందుకు ఆయన్ని అంధకారంలో తీసుకువెళ్లాలని చూశారు? ఆయన మీద దాడి జరగాలని, ఉత్తరాంధ్రలో భయభ్రాంతులు సృష్టించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించింది.

* శ్రీ పవన్ కళ్యాణ్ ని రాజకీయంగా ఎదుర్కోలేకే కుట్ర

రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ప్రభుత్వం ఈ విధంగా కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది. ప్రజా ప్రయోజనాల కోసం, రాష్ట్రం కోసం నిలబడే శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఉత్తరాంధ్ర రానివ్వకుండా కుట్ర చేసింది. మంత్రి గారి పీఏ, పోలీసు అధికారి మీద దాడి జరిగిందని మరో అధికారి ప్రెస్ మీట్ పెడతారు. మా నాయకుల్ని పేరు పేరునా పిలిపించి బెల్టుతో కొట్టారు. అధికారం శాశ్వతం కాదు అన్న విషయాన్ని శ్రీ జగన్ రెడ్డి గ్రహించాలి. భవిష్యత్తు ఇలాగే ఉండదన్న విషయం తెలుసుకోవాలి. అణచివేతకు గురి చేయాలనుకుంటే ప్రజలే తిరగబడతారు. జనసేన నిప్పుతో కాదు మంచి, మానవత్వంతో ఓ మార్పు కోసం, నైతిక విలువల కోసం, కొత్త తరం కోసం ప్రయత్నం చేస్తుంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాయకుల్లో అదే భరోసా నింపారు. అదే సమయంలో పోలీస్ శాఖను కించపర్చే విధంగా మాట్లాడవద్దని సూచించారు. వారు ప్రభుత్వ పెద్దల ఆదేశాలను మాత్రమే అమలు చేస్తున్నారన్న విషయాన్ని అర్థమయ్యేలా చెప్పారు" అన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



జనసేనానిపై కుట్ర

శతఘ్ని న్యూస్: అక్టోబర్ 15వ తేదీన విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నోవాటెల్ హోటల్ కు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తరలి వెళుతున్న సమయంలో ఆయనపై దాడి చేయడానికి బలమైన కుట్ర జరిగిందని ఢిల్లీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అందులో భాగమే అంధకారం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రయాణం చేస్తున్న మార్గంలో విద్యుత్ సరఫరాను ఆపేశారు. అంతా చీకటి. మొబైల్ ఫోన్ల వెలుతురులో ఆయన ప్రయాణం కొనసాగింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని వేలాది మంది జనసైనికులు, వందలాది వాహనాలు అనుసరించడం, జనసేనాని అప్రమత్తంగా ఉండడంతో కిరాయి వ్యక్తులు సాహసం చేయలేకపోయారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం... విమానాశ్రయం నుంచి జనసేనాని ర్యాలీగా వస్తున్న సందర్భంలో అలజడి, అల్లరి సృష్టించి జనసేనానిపై దాడికి పన్నాగం పన్నినట్లు తెలుస్తోంది. ర్యాలీని తెలుగుతల్లి ఫ్లై ఓవర్ దాకా శ్రీ పవన్ కళ్యాణ్ గారి వాహనాన్ని డి.సి.పి. శ్రీ నాగన్న అనుసరించారు. రైల్వే కాలనీ కూడలిలో తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వద్ద డి.సి.పి. శ్రీ సుమిత్ గరుడ ఒక్కసారిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి వాహనం పైకి ఎక్కి ఆయనను అదిలించడం ప్రారంభించారు. ఆ సమయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏ మాత్రం ఆవేశానికి లోనైనా చుట్టూ ఉన్న జనసైనికులు కూడా ఆవేశానికి గురయ్యే అవకాశం ఉంది. చుట్టూ చీకట్లు. ఇదే అదునుగా ముందస్తు పథకం ప్రకారం ర్యాలీని అనుసరించిన కిరాయి మూకలు శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై దాడి చేసేవారు. అయితే.. శ్రీ సుమిత్ గరుడ ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంయమనం పాటించడంతో కుట్రదారుల పన్నాగం పారలేదు. వైసీపీకి చెందిన నాయకులు సామాజిక మాధ్యమాల ద్వారా తమ మనుషులను శ్రీ పవన్ కళ్యాణ్ గారి ర్యాలీ అడ్డుకోవాలని ఉసిగొల్పారు. తాటిచెట్లపాలెం, రైల్వే న్యూ కాలనీ జంక్షన్లలో దాడి చేయాలని పన్నాగం వేశారు. అయితే అశేష జన సందోహం ఉండటంతో వారి కుట్రలు పారలేదు.

ర్యాలీకి ముందు రోజు రాత్రి విశాఖపట్నంలో ఒక ముఖ్యమైన వ్యక్తి ఇంట్లో కుట్రకు రూపకల్పన జరిగింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రయాణించే మార్గంలో అంధకారం అలుముకొనేటట్లు అప్పుడే ఆలోచన చేశారు. ఆ ముఖ్యమైన వ్యక్తి ఈ పథకాన్ని అమలు చేయడానికి కొంత సంశయించినప్పటికీ 'పై వాళ్ళు' ఆదేశించడంతో ఈ కుట్రను అమలు చేయడానికి ఆమోదం తెలపవలసి వచ్చింది.

కొందరి వ్యక్తుల ఫోన్ సంభాషణల ద్వారా ఈ కుట్రను తెలుసుకున్న ఢిల్లీ వర్గాలు రానున్న రోజులలో "అప్రమత్తం" గా ఉండవలసిందిగా జనసేన నాయకత్వానికి హెచ్చరికలు చేశారు.

* సిద్ధవటంలోనే శ్రీ పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన ఖరారు

ఆగస్టు 20న కడప జిల్లా సిద్ధవటంలో జనసేన రైతు భరోసా యాత్ర, మరుసటి రోజు 21న తిరుపతిలో జనవాణి కార్యక్రమాలు జరిగాయి. ఆ సందర్భంలోనే విశాఖపట్నంలో మూడు రోజులపాటు పార్టీ కార్యక్రమాలు జరపాలని నిర్ణయం జరిగింది. 22వ తేదీన మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఈ పర్యటనను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సానుకూలమైన రోజులలో ఈ పర్యటన జరపాలని సమావేశం నిర్ణయించింది.

పార్టీ కార్యక్రమాలు ఎప్పుడు, ఎక్కడ జరిపినా అక్కడ సభా వేదిక, లేదా ఆడిటోరియం లభ్యతతోపాటు వాతావరణ పరిస్థితుల అనుకూలత ఆధారంగా కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాల కమిటీ నిర్ణయించి నిర్వహిస్తుంది. సెప్టెంబర్లో జనవాణి నిర్వహించడానికి విశాఖ డాబా గార్డెన్స్ లో సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలో ఉన్న సీతారామరాజు ఆడిటోరియం కోసం జనసేన స్థానిక నాయకత్వం ప్రయత్నించింది. ఆ నెలలో నాలుగు ఆదివారాలూ ముందస్తుగానే బుక్ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆడిటోరియం విశాఖ నగరం నడిమధ్యలో ఉన్నందున అందరికీ అందుబాటులో ఉంటుందని స్థానిక పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఆడిటోరియం అందుబాటులో లేకపోవడం వల్ల ఈ కార్యక్రమం అక్టోబర్ నెలకు వాయిదా పడింది.

అక్టోబర్ 7న పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి అధ్యక్షతన మరోసారి సమావేశమై జనవాణి నిర్వహణ గురించి చర్చించింది. 16వ తేదీ ఆదివారం జనవాణి నిర్వహించాలని, 15వ తేదీ సాయంత్రానికి విశాఖపట్నం చేరుకొని 6 గంటలకు విశాఖ అర్బన్, రూరల్ జిల్లాల నాయకులు, వీర మహిళల సమావేశం నిర్వహించాలని నిర్ణయం జరిగింది.

విశాఖలోని నాయకులకు సీతారామరాజు ఆడిటోరియంను బుక్ చేయవలసిందిగా 7వ తేదీన తెలియచేయడం జరిగింది. అదే రోజున ఆడిటోరియం నిర్వాహకులను సంప్రదించగా 16వ తేదీ కోసం వేరే సంస్థ బుక్ చేసుకుందని చెప్పారు. అప్పుడు పోర్ట్ ఆడిటోరియంలో జరపాలని నిర్ణయించి ఆడిటోరియం అధికారులను సంప్రదించవలసిందిగా పార్టీ కేంద్ర కార్యాలయం స్థానికి నాయకత్వాన్ని కోరింది. అదే రోజు అంటే అక్టోబర్ 7వ తేదీ నాడే శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ నాదెండ్ల మనోహర్ గారి ఫ్లైట్ టిక్కెట్లను పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి బుక్ చేశారు.

* విశాఖ పర్యటనపై అధికారిక ప్రకటన

సభా వేదిక ఖరారు కాకుండా జనసేన పార్టీ కార్యక్రమాలను ఎప్పుడూ పార్టీ కార్యాలయం ప్రకటించదు. ఎందుకంటే గత అనుభవాలు అటువంటివి. సభా నిర్వహణకు అనుమతులు రాకుండా... ఆడిటోరియంలు, చివరకు నాయకులు బస చేయడానికి హోటల్ రూమ్ లు సైతం ఇవ్వకుండా వై.సి.పి. ప్రజా ప్రతినిదులు బెదిరింపులకు పాల్పడటం, అనుమతులు ఇచ్చినవారిని లక్ష్యంగా చేసుకోవడం వారికి పరిపాటిగా మారిపోయింది. దీనిని దృష్టిలో పెట్టుకుని కార్యక్రమం షెడ్యూలు ఖరారు అయినప్పటికీ అన్ని అనుమతులు పొందడం పూర్తయ్యాకే కార్యక్రమం గురించి అధికారికంగా పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటిస్తుంది.

అందువల్ల ఈ కార్యక్రమం చాలా ముందస్తుగానే నిర్ణయమైనప్పటికీ అక్టోబర్ 10వ తేదీన అధికారికంగా ప్రకటించడం జరిగింది. అప్పటికి అనుమతుల తతంగం పూర్తయింది.

* 8న విశాఖ గర్జనకు పిలుపు

విశాఖపట్నంలో 'గర్జన' నిర్వహించాలని వై.సి.పి. ఆధ్వర్యంలోని జాక్ అక్టోబర్ 8న పిలుపునిచ్చింది. మరి 7 వ తేదీనే నిర్ణయమైన జనసేన కార్యక్రమం గర్జనకు పోటీ కార్యక్రమం ఎలా అవుతుంది? రాజధానిపై జనసేన పార్టీ స్టాండ్ పార్టీ అధ్యక్షులు ఎప్పుడో ప్రకటించారు. గర్జనకు వ్యతిరేకంగా జనవాణి కార్యక్రమాన్ని విశాఖలో జనసేన నిర్వహించిందని ఎలా అడ్డగోలుగా అనగలరు? అధికారం మీ చేతుల్లోనే ఉందిగా.. విమానం టిక్కెట్లు ఎప్పుడు బుక్ అయ్యాయో, 7వ తేదీన ఆడిటోరియం నిర్వాహకులను జనసేన నాయకులు సంప్రదించారో లేదో నిర్ధారించుకోవచ్చు. జనసేనపై ఎంత బురద చల్లాలని ప్రయత్నించినా ముందుగా అవి మీ చేతులనే మకిలి చేస్తాయి. జనసేన మాత్రం ప్రజాదరణతో ప్రకాశిస్తూనే ఉంటుంది.

* నోవాటెల్ దిగ్బంధనం... పవన్ కళ్యాణే లక్ష్యం

వైసీపీ వ్యవస్థలను గుప్పిట పెట్టుకొని శ్రీ పవన్ కళ్యాణ్ గారు లక్ష్యంగా ఎలాంటి కుట్రలకు తెర తీసిందో ప్రతి ఒక్కరూ గ్రహించాలి. 15వ తేదీ రాత్రి 9 గంటల తరవాత శ్రీ పవన్ కళ్యాణ్ గారు నోవాటెల్ హోటల్ కు చేరుకున్నారు. 6వ అంతస్తులో బస చేశారు. అదే అంతస్తులో పార్టీ పి.ఎ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పి.ఎ.సి. సభ్యులు శ్రీ నాగబాబు గారు బస చేశారు. మరి కొన్ని గదుల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు. ఆ రోజు రాత్రి పోలీసు బలగాలు వందల సంఖ్యలో నోవాటెల్ ను చుట్టుముట్టి భయానక వాతావరణం సృష్టించారు. పార్టీ అధ్యక్షులను కలిసేందుకు వచ్చిన పార్టీ నాయకులను అరెస్టు చేసి గుర్తు తెలియని ప్రదేశాలకు తరలించడం మొదలుపెట్టారు. అదే విధంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు బస చేసిన ఆరో అంతస్తులోకి పోలీసులు ప్రవేశించి జనసేన నాయకులను బరబరా ఈడ్చుకొంటూ వెళ్ళిపోయారు. అర్ధరాత్రి మరోమారు ప్రవేశించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉన్న గదిని తనిఖీ చేయాలని ప్రయత్నించారు. ఆ గది ముందు హంగామా సృష్టించారు. అదే విధంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారి గది ముందూ అదే రీతిలో పోలీసులు ప్రవర్తించారు. శ్రీ నాగబాబు గారి వ్యక్తిగత సిబ్బందిని బలవంతంగా అరెస్టు చేశారు. ఆరో అంతస్తులో ఉన్న పార్టీ నాయకులను అరెస్టు చేసి గుర్తు తెలియని ప్రాంతానికి తరలించారు.

ఈ అరెస్టులను ప్రశ్నించిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి యశస్వి గారిని బలవంతంగా పోలీసు వాహనంలోకి ఎక్కించి నిబంధనలకు నీళ్లొదిలారు. మహిళలను రాత్రిపూట అరెస్టు చేయరాదని నిబంధనలు చెబుతున్నా మగ పోలీసులే ఆమెను అరెస్టు చేయడాన్ని చూస్తే పోలీసు వ్యవస్థ పనితీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది.

ఆ రోజు పోలీసు వ్యవస్థను చెప్పుచేతల్లో పెట్టుకొని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు లక్ష్యంగా అర్ధరాత్రి వేళ అరెస్టు చేసి రాష్ట్రంలో అలజడి రేపాలని కుట్ర పన్నినట్లు ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం.

* తుని నుంచీ అదే కుతంత్రం

వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కుట్రనే నమ్ముకొంది. సామాజిక వర్గాల మధ్య అలజడి రేపే కుతంత్రాలకు రచన చేస్తుంది. తునిలో కాపులకు సంబంధించిన సమావేశం సందర్భంగా రైలు దహనం ఘటన వెనక ఎవరున్నారు... కుట్రను రచించింది ఎవరు అంటే వేళ్లన్నీ వైసీపీనే చూపిస్తాయి. నాలుగేళ్ల కిందట విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తి నాటకాన్ని వైసీపీ అధినేత ఎలా రక్తి కట్టించి సానుభూతి పొందే ప్రయత్నం చేశారో అందరూ చూశారు. పులివెందుల గొడ్డలి కథ కూడా అలాంటిదే. బాబాయి వివేకానంద రెడ్డి హత్య ఘటనకు ఎన్ని రంగులు పులిమారో తెలుసు. ఆ హత్యకు కడప ఎంపీ సీటు తగాదాయే కారణమా అంటే వాస్తవమే అని వైసీపీ అధినేత సోదరే ఢిల్లీలో చెప్పారు.

పచ్చని కోనసీమలో చిచ్చు రగిల్చిన పాపం ఎవరిది? కులాల కుంపటి రగిలించాలని చూశారు. అందులో భాగంగానే తమ క్యాబినెట్ సహచరుడి ఇంటిని తగలబెట్టించారు. ఓ శాసన సభ్యుడి ఇంటిని ధ్వంసం చేయించారు. అమలాపురంలో సృష్టించిన ఈ విధ్వంసంతో కులాల మధ్య గొడవలు రేపి సామాజిక అశాంతి నెలకొనేలా చేయాలని చూశారు. ముఖ్యంగా కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొని వారిపై బురద చల్లాలనేది పాలకపక్షం కుట్ర. ప్రజలు విజ్ఞతతో యోచించి ఈ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టారు.

ఇప్పుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు లక్ష్యంగా విశాఖపట్నంలో వైసీపీ కుట్ర పన్నింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచీ ఏదో విధంగా అలజడి రేపాలని చూశారు. అది సాధ్యం కాకపోవడంతో నోవాటెల్ దగ్గర అలజడి రేపే విధంగా పోలీసు చర్యలు, ఆంక్షలు ఉన్నాయి.

* జనసేన అంటే వై.సి.పి.కి భయం

జనసేనకు రోజురోజుకీ పెరుగుతున్న జనాదరణ చూసి వై.సి.పి. నాయకులకు భయం, వణుకు పట్టుకున్నాయి. అందువల్లే జనసేన ఏ కార్యక్రమం నిర్వహించినా కార్యక్రమం ముగిసీ ముగియగానే వై.సి.పి. జాతిరత్నాలు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత జీవితాల్లోకి ప్రవేశించి నిర్లజ్జగా, నిస్సిగ్గుగా అవాకులు చవాకులు పేలతారు. వై.సి.పి. విశాఖ కుట్రకు ఈ వణుకే కారణం. అధికారం తమ చేతుల నుంచి జారిపోతుందని భయం. అధికారం పోతే వారి పరిస్థితి ఏమిటో వారికి తెలియడం వల్లే ఈ కుట్రలు.. కుతంత్రాలు!

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



బత్తుల ఆధ్వర్యంలో "నా సేన కోసం నా వంతు"



బత్తుల సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం సంపత్ నగర్ గ్రామంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన నా సేన కోసం నా వంతు కార్యక్రమానికి విచ్చేసిన రాజానగరం నియోజకవర్గ నాయకులు బత్తుల బలరామకృష్ణ మరియు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాసేన నావంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మికి సంపత్ నగర్ ప్రజలు ఘనస్వాగతం పలికారు. రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ సభను అలంకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ జనసైనికులకు అభివాదం చేస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. అంబులెన్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం ముగించుకుని ఆదివారం సాయంత్రం మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ నుంచి బయలుదేరి విశ్రాంతి తీసుకోకుండా రెండు గంటల్లో సంపత్ నగర్ కి చేరుకున్నాం. ఆలస్యమైనందుకు జనసైనికులు మన్నించాలని అన్నారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ దోచుకోవడం కోసం దాచుకోవడం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం వచ్చిన నాయకుడు ఎవడైనా ఉన్నాడంటే అది కేవలం పవన్ కల్యాణ్ గారు మాత్రమే అని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంగారు భవిష్యత్తు కేవలం జనసేనతోనే సాధ్యమని వివరించారు. గాలి, నీరు, వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జనసేనకు మాత్రమే ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ ఇస్తానన్న ఉచిత గృహాల నిర్మాణం ఆదిలోనే అంతమైపోయిందని ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. రైతుల సబ్సిడీలు తొలగించి పంటపొలాల్లోని మోటార్లకు ఛార్జీలు విధించి రైతులని అవమానిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. దేశ ధాన్యాగారం ఉండే ఆంధ్రప్రదేశ్లో రైతన్నకు అండ లేకుండా పోవడం అధికార పార్టీ సిగ్గు పడాల్సిన విషయం అని బత్తుల ధ్వజమెత్తారు. నష్టపోతున్న రైతులకి అండగా జనసేన నిలబడుతుంది. ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్ధారోగ్య పథకంగా మారుస్తున్న తీరుని తప్పుపట్టారు. పేదలకు ఎలా మెరుగైన వైద్యం అందుతుంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాపునేస్తం ఊసేలేదు, ఉచిత పథకాల మాటేలేదు. చెప్పినవి నవరత్నాలు పెట్టినది పంగనామాలు అని ఎద్దేవా చేశారు. తండ్రిని చూసి తనయుడికి ఓటు వేస్తే తనయుడు యముడై రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నాడని బత్తుల పేర్కొన్నారు. అర్హత ఉన్నా చెయ్యడానికి ఉద్యోగాలు లేవని ఉపాధి అవకాశాలు లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఉద్యోగాల ఊసు ఎత్తితే వాలంటీర్లు, సచివాలయాల ఉద్యోగాలు తప్ప ఇంక ఎటువంటి మాటలేదని నిరుద్యోగుల కోసం జనసేన పోరాడుతుందని తెలియజేశారు రాజధాని లేని రాష్ట్రంలో రాజన్న రాజ్యం ఎలా తెస్తారు జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలన్నా, రైతులు ఆనందంగా ఉండాలన్నా జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవ్వాలని ఆ మార్పు ఇక్కడినుంచే మొదలవ్వాలని విజ్ఞప్తి చేశారు. జనసేనలో ఒకే కులం, ఒకే మతం, ఒకే వర్గం ఉంటాయని, నియోజకవర్గంలో ఉన్న అసమానతలను తొందర్లోనే తొలగిపోతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాణం పోయే వరకూ జనసైనికులకు, వీరమహిళలకు అండగానే ఉంటానని మరొక్కసారి గుర్తు చేశారు. నా సేన నావంతు అనే కార్యక్రమానికి మీరు అందించే సహకారం అయోధ్య రామ మందిరానికి మనమిచ్చిన విరాళమంత గొప్పదని వెల్లడించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాసేన నావంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ప్రసంగిస్తూ పవన్ కళ్యాణ్ తలపెట్టిన నా సేన కోసం నావంతు కార్యక్రమం ఇంత బ్రహ్మాండగా జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జనసైనికులు ఎప్పుడూ ఒకరికి ఇచ్చే స్థాయిలో ఉంటారే కాని ఒకరి దగ్గర ఆశించే స్థాయిలో ఉండరని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడే పార్టీ కోసం పనిచేయడం మా అదృష్టంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

బత్తుల బలరామకృష్ణ గారి సమక్షాన జనసేనలో భారీ చేరికలు

రాజానగరం నియోజకవర్గ రాజకీయాల్లో పెను మార్పు తీసుకొచ్చి జనసేన పార్టీని అంచెలంచెలుగా విస్తరింపజేస్తూ.. ప్రజాక్షేత్రంలో ప్రజలకోసం బలంగా పోరాడుతున్న బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి లను ఎందరో ఆదర్శంగా తీసుకుని జనసేన వైపు అడుగులు వేస్తున్నారు. జనసేన పార్టీ విధివిధానాలు, బత్తుల దంపతులు ప్రజలకు చేసే మేలుకు ఆకర్షితులై ఆదివారం రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం, సంపత్ నగర్ గ్రామంలో వైసీపీ, టీడీపీ పార్టీల నుంచి సుమారు "70" మంది జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నూతన నాయకులకు, కార్యకర్తలకు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంతో రాజానగరం మండలంలోని మారుతున్న రాజకీయ సమీకరణాలకు మరింత బలం చేకూరింది. అడుగడుగునా జనసేనకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ..బత్తుల బలరామకృష్ణ నాయకత్వంలో రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ఎన్నడూ లేని విధంగా ఉండబోతోందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు సంపత్ నగర్ ఉప సర్పంచ్ నల్లా దుర్గాప్రసాద్, సేనపతుల మహేష్, తోరాటి చంచారావు, తిరుమలనాధుని కొండలరావు, కోనె మాణిక్యరావు, సేనపతుల మహేష్, పెంటగ్లి రాంబాబు, చెల్లూరి రాంబాబు, అయోధ్యుల శ్రీను, పినికి శ్రీను (డాన్), పెంటగంట్ల సూరిబాబు, రాయుడు శ్రీధర్, నల్లమల దొరబాబు, పేపకాయల శివ, ఆకుల అయ్యప్ప, చెల్లూరి సత్తిబాబు, యాళ్ళ సత్యనారాయణ, మదిరెడ్డి వెంకన్న, అరిగెల రామకృష్ణ, బోయిడి వెంకట్, నాతిపాము దొర, అడ్డాల దొర తదితరులతో పాటు సంపత్ నగర్ గ్రామ జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



జనంకోసం జనసేన 336వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనం కోసం జనసేన 336వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ మొక్కల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర ఆధ్వర్యంలో గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 700 మొక్కలు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 90895 మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గోకవరం మండల అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, గోకవరం మండల కార్యదర్శి అరిసెపు విజయ్ కాంత్, రంప యర్రంపాలెం గ్రామ మీడియా సెల్ అధ్యక్షులు దేవలంక బాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి నరుకుల మణికంఠ స్వామి, కర్రీ సుబ్రహ్మణ్యం, పిల్లి మహేష్, గంజి లక్ష్మీనారాయణ, కసిరెడ్డి చంటిబాబు, యార్దల లక్ష్మీనారాయణ, పంతం సాయిరాం, గంగంపాలెం నుండి గట్టెం దొరబాబు, జె.కొత్తూరు గ్రామ అధ్యక్షులు గుంటముక్కల మధు, గోనేడ నుండి వల్లభశెట్టి నాని, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ లకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా రంప యర్రంపాలెం గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన ఊడి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు, సిరంగి బూరయ్య కుటుంబ సభ్యులకు, గుల్లింకల నాని కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మారిశెట్టి శ్రీనివాసరావుపై దాడిని ఖండించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: గుంటూరు, అధికార పార్టీ నేతలు అడ్డగోలుగా జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుతో కలిసి అక్రమ కేసులో ఇరికించి ఇబ్బంది పెట్టడాన్ని ఓర్చుకోలేక మనస్థాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామానికి చెందిన మారిశెట్టి శ్రీనివాసరావు అను జనసేన కార్యకర్తను బోనబోయిన శ్రీనివాసరావు పరామర్శించారు. తప్పుడు కేసు బనాయించి అతన్ని, అతని కుటుంబాన్ని మానసికంగా ఒత్తిడికి గురిజేయడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడంటే అధికార పార్టీ నేతల అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుందని ఆయన అన్నారు. రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు ఉండాలి తప్ప భౌతిక దాడులు చేయడం హేయమని అన్నారు. మారిశెట్టి శ్రీనివాసరావు పై అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఒక పథకం ప్రకారం తమ పార్టీకి చెందిన దళిత యువకులను ప్రోత్సహించి భౌతిక దాడి చేయించడమే కాక తిరిగి దెబ్బలు తిన్న వ్యక్తి పైన కేసు పెట్టి పోలీసులు ద్వారా ఒత్తిడి తేవడంతో శ్రీనివాసరావు భయంతో పురుగుమందు తాగి ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి విధానం అవాంఛనీయమని వారు అన్నారు. కొంతమంది దళిత కుటుంబాలకు చెందిన యువకులు ఇటువంటి కుట్రలకు పావులుగా మారవద్దని, సామాజిక న్యాయం కోసం పోరాడి అన్ని రకాలుగా వెనుకబడిన తమ జాతి అభ్యున్నతికి పాటుపడాలని, అందుకు జనసేన పార్టీ సరైన వేదిక అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాక్షాత్తు మంత్రి అంబటి రాంబాబు నియోజకవర్గంలో ఇటువంటి దుశ్చర్యలు పదే పదే జరుగుతుండడం దురదృష్టకరమని, ఇప్పటికైనా మంత్రిగారు మేల్కొని మంచి పనులపై దృష్టి పెట్టాలని అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలకు ఏ చిన్న ఇబ్బంది కలిగిన పార్టీ తరపున ప్రజా ఉద్యమాలకు సైతం వెనుకాడబోమని అన్నారు. మారిశెట్టి శ్రీనివాసరావు సేవించిన గడ్డి మందు చాలా ప్రమాదకరమైనదని, అతని ప్రాణానికి ఎటువంటి ముప్పు వాటిల్లిన వైసిపి నేతలు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. అనంతరం రూరల్ సిఐని కలసి కేసు పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. మారిశెట్టి శ్రీనివాసరావుపై భౌతిక దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నారాదాసు ప్రసాదు, జిల్లా అధికార ప్రతినిధి తవిటి భావనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, నాదెండ్ల నాగేశ్వరరావు, సిరిగిరి పవన్ కుమార్, తాడువాయి లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు, పార్టీ కార్యాలయం ఇన్చార్జ్ సిరిగిరి మణికంఠ, వల్లెం శ్రీనివాసరావు, పలువురు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

నంద్యాల జనసేనలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: నంద్యాల జిల్లా, నంద్యాల నియోజకవర్గంలో మరియు చుట్టూ పక్కల గ్రామాల నుండి 200 మంది కార్యకర్తలు జనసేన యువ నాయకులు చందు, సుందర్ ఆధ్వర్యంలో కొత్తగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జనసేన రాష్ట్ర మహిళా సాధికారత ఛైర్ పర్సన్ శ్రీమతి రేఖ గౌడ్, మైనారిటీ నాయకులు అర్షద్, నంద్యాల జనసేన నాయకులు పి.సుధాకర్, సురేష్ చౌదరి, సందీప్, పి.రవి, సాయి, జనసైనికులు ఫక్రుద్దీన్, ఫరూక్, ఫ్రాన్సిస్, చిన్న, రవి, అభి, సుబ్బు, షబ్బీర్, సుంకన్న, మల్లికార్జున, రఫీ, సునీల్, జమాల్ బాషా నాగరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022

ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట 30 వ రోజు పాదయాత్ర

శతఘ్ని న్యూస్: ఏలూరు, వైసీపీ పాలనలో అభివృద్ధి తిరోగమనమేనా? కనీసం రహదారులకు కూడా మరమ్మతులు చేయలేరా అని వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడిన రెడ్డి అప్పల నాయుడు ఆదివారం స్థానిక 12 వ డివిజన్ పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న కుండీ బొమ్మ సెంటర్ ఏరియాలో నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికీ పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వ్యవస్థలు కూడా అసమర్థ పాలన వలన నిర్వీర్యం అయ్యాయని, కనీస సమస్యలు కూడా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, దీంతో ప్రజలు నిరంతరం కష్టాలు పడుతున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏలూరు నియోజకవర్గంలో వివిధ డివిజన్ లో పర్యటించానన్నారు. అన్ని డివిజన్ లు అనేక రకాల సమస్యలు ఉన్నాయని, పాలకులు ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రహదారులు కూడా సజావుగా లేకపోవడంతో రాకపోకలు సాగించేందుకు కష్టాలు పడుతున్నారు. రోడ్లన్నీ గోతుల మయం కావడం నాలుగు చినుకులు పడితే మినీ చెరువులు వలే రహదారులు దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సజావుగా లేకపోవడంతో మురుగునీరు కలయికతో రోడ్లకు దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలోని నగరపాలక సంస్థకు కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నాగాని చిన్నపాటి పనులు కూడా చేయలేకపోయారని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆళ్ళనాని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీకు ఏలూరు ప్రజలు పదవిని కట్టబెట్టింది అలంకరణ కోసం కాదు. ప్రజలు అనేక రకాల అవస్థలు పడుతున్నారు అవి మీకు కనిపించడం లేదా ? ప్రజలకు ముఖ్యమైన మంచినీరు, రహదారుల సమస్యలపై కూడా పట్టించుకోకపోవడంతో ప్రజలు అనారోగ్యం పాల్పుతున్నారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండటంతో దోమలు పెరిగాయని, పందులు సంచరించడంతో అనారోగ్య పరిస్థితులు ఎక్కువవుతున్నాయని చెప్పారు. ప్రజలు ఆగ్రహానికి గురికాకముందే పాలకులు అధికారులు స్పందించి ప్రజల కనీస సౌకర్యాలను, మౌళిక వసతులను కల్పించాలని ఆయన కోరారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని రోడ్లపై ఉన్న గోతులను పూడ్చాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కోశాధికారి పైడి లక్ష్మణరావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, జాయింట్ సెక్రటరీ ఎట్రించి ధర్మేంద్ర, కార్యనిర్వహక కార్యదర్శి గొడవర్తి నవీన్, కార్యవర్గ సభ్యులు బోండా రాము నాయుడు నాయకులు రెడ్డి గౌరీ శంకర్, నిమ్మల శ్రీనివాసు, కందుకూరి ఈశ్వరరావు, వల్లూరి రమేష్, అగ్గాల శ్రీనివాస్, బుద్ధ నాగేశ్వరరావు, సురేష్, గోపి, పొన్నూరు రాము, శివ, దుర్గారావు , తోట రవి, మజ్జి శ్రీనివాస్, వేముల బాలు, స్థానిక నాయకులు అగ్గాల ప్రతాప్, హరికృష్ణ, యేసు, యువి, రామ్ కిరణ్, మురళి, రాము, పండు, ఫణి, గనిరెడ్డి కిరణ్, కేశవ వీరమహిళలు లంకా ప్రభావతి, సరళ, తుమ్మపాల ఉమాదుర్గ, దుర్గ బి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి ఆర్టీసీ డిపో అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించిన వాసగిరి మణికంఠ

శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా, గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణం, గుత్తి ఆర్టీసీ డిపో అధికారుల నిర్లక్ష్యాన్ని అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయలు ఆదాయం ఉన్న గుత్తి బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయం, ముఖ్యంగా బస్టాండ్ పైకప్పు కూలి పెచ్చులూడి పడడంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలయి ఇబ్బందులు పడుతున్నా ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు ముద్దు నిద్రలో ఉంటూ ఏమాత్రం పట్టించుకోని వైనాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. సెస్ పేరిట డీజిల్, పెట్రోలు రేట్లు పెంచడంలోను మరియు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడంలో ఉన్న శ్రద్ధ రోడ్లు వేయడంలోనూ, పాత బస్సులు స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయడంలోనూ దృష్టిపెట్టాలని దశాబ్దాల చరిత్ర కలిగిన గుత్తి ఆర్టీసీ బస్టాండ్ లో వాణిజ్య కార్యకలాపాల నిమిత్తం ఉన్న స్థలాలను లీజుకు ఇచ్చిన ఆర్టీసీ అధికారులు ఆదాయాన్ని పొందుతున్నారు తప్ప, సంస్థ ద్వారా వచ్చిన ఆదాయంలో 10% కూడా ప్రయాణికుల సౌకర్యాల కోసం వినియోగించడం లేదు. కేవలం గుత్తి ఆర్టీసీ డిపో అధికారులకు ఆదాయం పెంపుపై ఉన్న శ్రద్ధ ప్రయాణికుల క్షేమం మరియు సౌకర్యాలు పట్ల లేదు, శిథిలావ్యస్థకు చేరుకున్న ఆర్టీసీ బస్టాండును పునర్నిర్మించాలని మరి ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం వారు మూడు రాజధానులు కడతాం, జిల్లాకు ఒక ఎయిర్పోర్ట్ కడతామని ప్రగల్భాలు పలకడం కాదు మొదట ఉన్న బస్టాండ్ లని బాగు చేయండి అని హితవు పలికారు. లేని పక్షంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన గుత్తి పట్టణంలో శిథిలావ్యస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మించే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022

జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బి.పి మరియు షుగర్ పరీక్షలు

శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, జనసేన దక్షిణ నియోజకవర్గ నాయకులు గోపికృష్ణ జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం, 33వ వార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, ఎస్సి కాలనీలో ఆదివారం ఉచిత బి.పి మరియు షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

వెలమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొన్న డాక్టర్ శ్రీధర్ పిల్లా

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, చిత్రాడ గ్రామం నందు వెలమపేటలో వెలమ సంఘం ఏర్పాటు చేసినటువంటి అన్నసంతర్పణ కార్యక్రమానికి కమిటీ వారి ఆహ్వానం మేరకు పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు విష్ణు హాస్పిటల్ అధినేత డా శ్రీధర్ పిల్లా(ఎం.డి జెనరల్ మెడిసిన్) అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నసంతర్పణ నిమిత్తం 5116/- రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

నిడదవోలు జనసేన ఆధ్వర్యంలో యర్ర కాలువ బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం

శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు మండలం, కంసాలీపాలెం గ్రామంలో గాంధీ జయంతి రోజున నిడదవోలు మండలం అధ్యక్షులు పోలీరెడ్డి వెంకటరత్నం(పి.వి.ఆర్) నిరాహార దీక్ష అనంతరం కంసలిపాలెం – మాధవరం గ్రామ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, వరద ప్రభావం తగ్గడంతో జనసేనపార్టీ నిడదవోలు ఆధ్వర్యంలో యర్ర కాలువ బ్రిడ్జి వద్ద రోడ్డు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం చేయాల్సిన పని జనసేన పార్టీ చేసిందని, ప్రతి సమస్యపై పోరాటం మాత్రమే కాకుండా అవసరమైన మేరకు పరిష్కారం కూడా జనసేన పార్టీ చూపుతుందని మాట్లాడారు. ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండలం ప్రధాన కార్యదర్శులు పాలకోడేటి గోపినాథ్, షేక్ రఫీ, అంబటి శ్యామ్ సుందర్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు యమన కాశీ, యడ్లపల్లి సత్తిబాబు, సంయుక్త కార్యదర్శి సేపేనా దుర్గ ప్రసాద్, కంసాలీపాలెం గ్రామ అధ్యక్షులు కోయి దుర్గప్రసాద్ మరియు నార్ని నానాజీ, కస్తూరి వెంకటసుబ్బారావు, సురేంద్ర యువ నాయకులు శివసాయి, నిడదవోలు మండలం జనసేన నాయకులు, జనసైనికులు, రైతులు పాల్గొన్నారు.

1500 కోట్ల రూపాయల నిధిని రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాలకేమైనా మళ్ళించుకున్నారా?

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో తానోస్ రెడ్డి పరిపాలన కులాలను రెచ్చగొట్టే విధంగా జరుగుతుంది అని ప్రస్తావించారు . ఈనెల 31 వ తారీకు కాపు సామాజిక వర్గానికి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడానికి గల కారణం ఏంటి అంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని మెడలు వంచి మరుగును పడి ఉన్న కాపు రిజర్వేషన్ ఏమైనా ఇప్పిస్తారా అదేవిధంగా కాపు కార్పొరేషన్ కి కేటా ఇచ్చిన 2000 కోట్ల నిధులకు సంబంధించి శ్వేత పత్రాన్ని ఏమైనా విడుదల చేసేదానికి సమావేశం అవుతున్నారా అనే విషయాన్ని స్పష్టత ఇవ్వాలి అదే విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తానోస్ రెడ్డి కాపులని అడ్డగోలుగా మోసం చేస్తున్నాడు అనే విషయం అందరికీ తెలిసిందే గతంలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గారు కాపు ఉద్యమ నాడు ఉద్యమాన్ని అణగదొక్కాలని గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టింది దానిని మేము ఆ విషయాన్ని మేము ఎప్పుడో ఖండించాం. అయితే ఆనాడు రైలుకి నిప్పు అంటించిన దోషులని ఎందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టుకోలేకపోయింది. మరి ఎందుకు కేసును మాత్రం ఎంతో తెలివిగా కొట్టేసింది అంటే దోషులను పట్టుకోవడం మీకు చేతకాక లేదంటే రైలుకు నిప్పంటించింది మీరేనా అనే అనుమానం కాపుల్లో నాస్తుంది. విషయాన్ని మాకు స్పష్టత ఇవ్వాలని వైసిపి కాపు నాయకులందరిని మేము అడుగుతున్నాం అదేవిధంగా మీకు దమ్ము ధైర్యం ఉంటే కాపు కార్పొరేషన్ లో మిగిలి ఉన్న 1500 కోట్ల రూపాయల నిధిని రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాలకేమైనా మళ్ళించుకున్నారా ఈ విషయాన్ని స్పష్టత ఇవ్వాలని మేము కోరుతున్నాం. మీరు ఎన్ని ఎతుగడ్డలు వేసిన మా అధినేత పవన్ కళ్యాణ్ గారిని ఏ విధంగా కూడా మీరు అడ్డుకోలేరు ఆపలేరు మీకు త్వరలోనే ప్రజలే బుద్ధి చెప్తారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్, వెంకటేష్, శివ, రవి ,కాజా, బిక్కీ దయాకర్, రామిరెడ్డి, చెంచయ్య, మల్లి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నాగళ్ళదిబ్బ జనసేన ఆధ్వర్యంలో సానిటైజేషన్

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట నియోజకవర్గం, పెనుమంట్ర మండలం, పొలమూరు గ్రామపంచాయతీ నాగళ్ళదిబ్బలో విష జ్వరాలతో విలవిల్లాడుతున్న ప్రజలు, గ్రామాల్లో విష జ్వరాల పీడుతుల సంఖ్య ఎక్కువగా నమోదు అవుతుంది. గ్రామ పంచాయతీ పారిశుధ్య నిర్వహణ పూర్తిగా గాలికి వదిలేయడం, తాగునీరు కలుషితం వంటి కారణాలతో అనేక ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో ఆదివారం పొలమూరు గ్రామం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు 11వ వార్డు మెంబర్ తోరం వెంకన్నబాబు అధ్వర్యంలో నాగళ్లదిబ్బ, చెన్నాడచెరువులో ప్రజలు విషజ్వరాల భారిన పడకుండా చెన్నాడచెరువు మరియు నాగళ్ళదిబ్బ ప్రాంతంలో విషజ్వరాలు అధికంగా ఉన్న కారణంగా ఆయా ప్రాంతాలలో దోమల నివారణకు మరియు వాటి వృద్ధిని నిర్మూలించడానికి ఎఫెక్టివ్ మైక్రో ఆర్గానిజం యొక్క ఏఈఎం లిక్విడ్ ని స్ప్రే చెయ్యడం, సానిటైజేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కందిబోయిన జగదీష్, గ్రామ కమిటీ సభ్యులు ఐరెడ్డి సత్యనారాయణ, లోకేష్ సత్తిబాబు 3వ వార్డు మెంబర్ గుండేపల్లి సుబ్బలక్ష్మి, జనసైనికులు అందే శివ, రమేష్, కొణిదెల శివ, తాడి సాయి, కందిబోయిన శ్రీను పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



మానవత్వం చాటుకున్న బండారు

జనసైనికుని కుటుంబానికి 5 లక్షల ఆర్థికసాయం

జనిపెల్ల యువకుడు తవిటికి వెంకటేష్ మాదిగకి బండారు శ్రీనివాస్ శ్రద్ధాంజలి తెలిపారు.

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ, అమలాపురం శివారు జనిపెల్ల గ్రామవాసి మాదిగ యువకుడు, తవిటికి వెంకటేష్ మాదిగ ప్రమాదవశాత్తు అనుకోని విధంగా మరణించడం జరిగిన కారణంగా, ఈ విషయాన్ని అమలాపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్, మరియు మిరియాల అశోక్ మాదిగ వారి ద్వారా, మా అధినాయకులకు, జనసేనాని పవన్ కళ్యాణ్ వారికి చేరవేయడం, వారు వెంటనే స్పందించి, ఆ నిరుపేద టీ వెంకటేష్ మాదిగ కుటుంబానికి అండగా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఆగమేఘాల మీద మాదిగ సంఘం పెద్దలు జిల్లా నాయకులు మిరియాల అశోక్ మాదిగ వారి ద్వారా ఆ చనిపోయిన యువకుడు వెంకటేష్ కుటుంబానికి అందజేశారు. మా అధినాయకుడు జనసేనానికి, ఎంతో మానవత్వం ఉన్నదని ఒక గొప్ప సాయంగా మరోసారి నిరూపించారు. అన్ని వర్గాల వారికి అండగా, భరోసాగా ఉండే నాయకుడిగా జనసేనాని పవన్ కళ్యాణ్ వారు నిలబడడం ఇటువంటి సేవాభావం, అన్ని కులాలను, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగే జనసేనాని పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకులకు, ధర్మమే రక్షిస్తుందని, అదే రాబోయే రోజుల్లో గెలిపిస్తుందని, పదిమందికి దారి చూపే నాయకుడు ఎప్పుడూ వర్ధిల్లాలని కోరుకుంటూ, మాదిగ దండోరా నాయకులకు, ఎమ్మార్పీఎస్ నాయకులకు, యువసేన నాయకులకు, మాదిగ సేన, ఉప కులాల నాయకులకు, అందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేయుచున్నానని తెలిపారు.

కశింకోట జనసైనికుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం, కశింకోట మండలం, కొత్తపల్లి బుచ్చియ్యపేట గ్రామంలో ఆదివారం జనసైనికుల ఆత్మీయ సమావేశం కాసిందేపు వెంకట అప్పారావు (అఖిల్ శ్రీను) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జనసేనాని ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖ సంఘటన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రస్తుతం వేగంగా రాజకీయ సమీకరణాలపై విశ్లేషిస్తూ రానున్న కాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా 2024లో రెపరెపలాడేందుకు జనసైనికులుగా అందరూ సమిష్టిగా కృషి చేసి, అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీకి బహుమతిగా ఇచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కోరుతూ, వచ్చే నెలలో కశింకోట మండలంలో జరిగే జనసేన పార్టీ బహిరంగ సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అనకాపల్లి నియోజకవర్గ నాయకులు మంగా ఈశ్వర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల నాయకులు గొంతిన ఈశ్వరరావు, కడిమి నాగ చిరంజీవి, గూడెపు మణికంఠ, కలిగెట్ల వీర, కాయల బాబురావు, అనకాపల్లి పట్టణ నాయకులు మద్దాల రాంజీ, వై సాయి ధర్మ, గొన్నా చంటి, పడాల యస్వంత్, మరియు కొత్తపల్లి బుచ్చియ్యపేట గ్రామ జనసైనికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

లాలుపురం గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, లాలుపురం గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో 18 సంవత్సరములు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి చట్టాల త్రినాధ్, జనసేన నాయకులు కాటూరి శ్రీనివాసరావు, గుంటూరు రూరల్ మండల నాయకులు తోట వెంకటేష్ మరియు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల భిక్ష కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి మాకినీడి శేషుకుమారి

శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం జల్లూరు గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష ధరించిన స్వాముల అన్నదాన బిక్ష కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు బుర్రా బాబ్జి స్వామి ఆధ్వర్యంలో బుర్రా సూర్య ప్రకాష్ ఆహ్వానం మేరకు పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గురుస్వామి ఆశీస్సులు తీసుకుని జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో తులతూగాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, గురు స్వామి పినగాడి సత్యనారాయణ, బుర్రా బాబ్జి, విశ్వనాధుల వరబాబు, విశ్వనాధుల సుబ్రహ్మణ్యం, గరగ బాబ్జి, బత్తిన విష్ణుమూర్తి, బత్తిన చక్రపాణి, బుర్రా శ్రీనివాస్, విశ్వనాధుల అప్పలరాజు, పాలిక రాజు, బండి హరీష్, బుర్రా శివదత్త కుమార్, తోట రమేష్, మణుగుల చిన్న, అల్లారుపు నవీన్, తాటికాయలు బుజ్జి, నామ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన 33వ రోజు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ గిరిసేన జనసేన– జనం వద్దకు– జనసేన 33 వ రోజు పర్యటనలో భాగంగా రేగులపాడు పంచాయతీ బొడ్లపాడు గ్రామంలో జనసేన ఎంపీటీసీ అభ్యర్థి జనసేన జానీ పర్యటన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన జానీ మాట్లాడుతూ బొడ్లపాడు గ్రామంలో ఊరుకి ఎటువైపు చుసినా సరే చాలా దారుణంగా బురదతో చెత్త చేదారంతో ఎక్కడ గుమ్ములు అక్కడే బురద, నీరు స్టాక్ అవ్వడం ఊరులో కొన్ని వీధులలో కాలువలు కూడా లేకుండా రోడ్లు వెయ్యకపోవడం వల్లన నీరు అనేది ఎక్కడికి అక్కడే ఉండిపోవడం వలన నడవటానికే భయంకరంగా ఉన్నది దాని వల్లన మలేరియా డెంగ్యూల బారిన పడి అనేకమైన రోగాలు కూడా దారితీస్తున్నాయి. కనుక ఊరు అభివృద్ధి బాధ్యత గెలిచే నాయకులకి ఉన్నది అని బొడ్లపాడు జనసేన ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి జనసేన జానీ గుర్తు చేస్తున్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022

నాయకులకు అన్నిటా ప్రగతి నేటికీ రాయలసీమ అభివృద్ధి మాత్రం అధోగతి..!

శతఘ్ని న్యూస్: చిత్తూరు, నాయకులకు అన్నిటా ప్రగతి.. నేటికీ రాయలసీమ అభివృద్ధి మాత్రం అధోగతి..! అని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సమైక్యాంధ్ర మొదలుకొని నేటివరకు రాష్ట్రాన్ని రాయలసీమకు చెందిన నాయకులే ఎక్కువ శాతం పైగా పాలించారన్నారు. అయినప్పటికీ రాయలసీమ మాత్రం అభివృద్ధికి నోచుకోలేక, వెనుకబాటుతనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాయలసీమలో కరువు కాటకాలు అధికంగా ఉన్నందున ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఇక్కడ నేతలను సీఎంగా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుందని ప్రజలందరూ భావించారన్నారు. అనేకసార్లు రాయలసీమకు చెందిన వ్యక్తులను ముఖ్యమంత్రిగా చేసినా... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని శివయ్య మండిపడ్డారు. రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేసిన దాఖలాలు లేవని, అయితే వీరు ఉన్నత పదవులు పొంది అధికారం అడ్డుపెట్టుకుని తమ వ్యక్తిగత ఆర్థిక ప్రగతిని తరతరాలకు తరగని రీతిలో సాధించుకున్నారని ఆరోపించారు. తాము, తమ కుటుంబం అన్నివిధాలా రాబందుల్లా దోచుకుని దాచుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న ఘనత పలువురు గత పాలకులు, నేటి పాలకులకు ఉన్నదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్వార్థంతో స్వలాభం కోసమే ఉన్నత పదవులు పొంది, అధికారంలోకి వచ్చాక ప్రజాధనాన్ని లూటీ చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు తప్ప రాయలసీమను మరింత వెనుకబడి పోయేలా చేశారని ఆయన అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నేతలు మూడు రాజధానులు అని పేర్కొంటూ అభివృద్ధి మంత్రం జపిస్తూ.. ఒక ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేసి రాష్ట్రం మొత్తాన్ని అభివృద్ధి చేయకుండా మూడు చోట్ల రాజధానులు అంటూ రాష్ట్ర అభివృద్ధిని విస్మరిస్తున్నారని పాలకుల తీరును శివయ్య దుయ్యబట్టారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకెళ్తున్న జనసేన

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం, అరకు వేలీ మండలం, పద్మపురం పంచాయతీ పరిధిలో గల రాణా జిల్లెడ గ్రామంలో ఆదివారం జనసేన బృందం ఆయా గ్రామంలో పర్యటించింది. ముందుగానే ఇంటింటికి జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు జనంలోకి తీసుకెళ్లారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు. ఆ యొక్క గ్రామాల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నట్లు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. దీనికై జనసేన పార్టీ స్పందిస్తూ ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా, మాదల శ్రీరాములు, అల్లంగి రామకృష్ణ, కొర్ర బంగారాజు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గిరిజనుల సమస్యలు పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూనే రాష్ట్రంలో ప్రభుత్వం చేతకాని ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని ప్రజా సమస్యలు ప్రభుత్వానికి పట్టవని తెలిపారు. సమస్యల పట్ల గళం విప్పి మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులను అక్రమంగా కేసులు బనయిస్తూ జైలుకు పంపిస్తుందని తెలిపారు. చేతకానికి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలని మీకోసం నిత్యం పోరాడుతున్న జనసేన పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని వారిని సూచించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసైనికులు రాజు, అప్పారావు తదితరులతో పాటు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

మైలవరం నియోజకవర్గ జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: మైలవరం, జి కొండూరు మండలం నాయకులు బత్తిన శ్రీనివాస్ ఇంటి వద్ద జి కొండూరు మండల అధ్యక్షులు వై.ఎల్ నరసింహారావు అధ్యక్షతన జనసేన మైలవరం నియోజకవర్గం జనసైనికుల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు పాల్గొనడం జరిగింది. జనసేన పార్టీ విధి విధానాల గురించి, ఇకముందు చేయబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొలియశెట్టి శ్రీకాంత్, చింతల లక్ష్మి, మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ మరియు జనసేన నాయకులు వై ఎన్ ఆర్, సుందరం రెడ్డి, నాగబాబు, కార్యకర్తలు సునీల్, నజీర్ మహేష్, రామకృష్ణ, క్రాంతి మహేష్, శ్రీనివాస్, ప్రభాకర్ సురేష్, సుజాత, స్వామి చక్రధర్, రాము వెంకటస్వామి వివిధ మండల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియాలో జనసైనికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

గుంతకల్ టూటౌన్ నూతన సీఐ గణేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్నిన్యూస్:గుంతకల్,నూతనంగా వచ్చిన గుంతకల్ టూటౌన్ సీఐ గణేష్ ని మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, సీనియర్ నాయకులు కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, మీకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా ఫోన్ చేయండి అని చెప్పడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు గుంతకల్ పట్టణ జనసేన పార్టీ శాఖ ద్వారా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు రెయిన్బో టైలర్ వీరాంజనేయులు, మార్కెట్ మర్చంట్ వ్యాపారి జనార్ధన్, కలర్ ల్యాబ్ ఓనర్ హనుమంతు, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షులు పాండు కుమార్, ఆటో రామకృష్ణ, బైక్ మెకానిక్ ఆంజనేయులు, బైక్ మెకానిక్ దాదు, 60 ఫీట్ రోడ్డు వెల్డర్ రమేష్, హెచ్ బి సి ట్యాంకర్ డ్రైవర్ సూరి పవన్ కుమార్ తదితర ముఖ్య నేతలు హాజరు కావడం జరిగింది.

శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అని సవాల్ విసిరిన గుడివాక శేషుబాబు

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ, సామాజిక పింఛన్లు అమ్మ ఒడి పథకం, రైతు భరోసా లాంటి పథకాల ద్వారా కాపులకు ఇచ్చిన లబ్ధి కాపు కార్పొరేషన్ నిధులలో ఎలా జమ కడతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు కార్పొరేషన్ కు కేటాయించిన నిధుల విషయంలో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము మీకు ఉందా అని జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు సవాల్ విసిరారు. ఇప్పటికైనా కాపుల మీద మీకు మీ జగన్మోహన్ రెడ్డికి ప్రేమ ఉంటే ఇంతకుముందు ఇచ్చిన హామీలు నెరవేర్చి అప్పుడు మాత్రమే ప్రజాక్షేత్రం లోకి వచ్చి ఓట్లు అడగాలని ఒకవేళ నెరవేర్చలేక పోతే కాపులను ఓట్లు అడిగే నైతిక హక్కు మీకు లేదని ఒకవేళ అడిగిన చీపుర్లతో కొట్టి తరమడానికి కాపు సోదరులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. విదేశీ విద్యా పథకం, ఎంఎస్ఎంఈ లాంటి పథకాలలో ఇప్పటివరకు ఎంతవరకు లబ్ధి చేకూర్చారు అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లను కాలేజీ యాజమాన్యం ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుంటే మీరు ఎక్కడ దాక్కున్నారు అని నిలదీశారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

తనయాలి గ్రామ పంచాయితీలో మన ఇళ్ళు – మన జనసేన

శతఘ్ని న్యూస్: నూళ్లూరుపేట నియోజకవర్గం, దొరవారి సత్రం మండలం, తనయాలి గ్రామ పంచాయితీలో సుమారు 210 పైగా కుటుంబాలను జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ నాయకత్వంలో స్థానిక జనసైనికుల ఆధ్వర్యంలో మన ఇళ్ళు – మన జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, స్థానిక సమస్యలన్నీ ప్రజలను నేరుగా అడిగి తెలుసుకుంటూ పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. అలానే స్థానిక సీసీ రోడ్లు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్చిస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పులి దిలీప్ మరియు స్థానిక పంచాయితీ జనసైనికులు పాండు, శేషగిరి, శివ, మోహన్, బాలాజీ, గురవయ్య, వెంకటేష్, మని, కార్తిక్, జనుభాయ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివారి పాడు నందు దుర్గామాత అమ్మవారి అన్నసంతర్పణలో డాక్టర్ శ్రీధర్ పిల్లా

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం ముమ్మిడివారి పాడు నందు ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత అమ్మవారి అన్నసంతర్పణ కార్యక్రమానికి కమిటీ వారి ఆహ్వానం మేరకు పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీధర్ పిల్లా(ఎం.డి జెనరల్ మెడిసిన్) అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి అన్నసంతర్పణ కార్యక్రమం నిమిత్తం 5116/– రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముమ్మిడి గంగ సత్యనారాయణ, ముమ్మిడి రమేష్, తైల పాండవ కృష్ణ, మొగలి రాంబాబు, ఏరికిరెడ్డి బుజ్జిబాబు, తైల ఏడుకొండలు, బండి వీరబాబు మరియు జనసైనికులు గ్రామ పెద్దలు కమిటీ వారు పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 31 అక్టోబర్ 2022



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)





JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam